# క్లైమాక్స్ చిత్రీకరణలో పుష్ప`2

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తున్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సినిమా అప్‌డేట్ గురించి ఎదురుచూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం ఆసక్తికర వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం పుష్ప ది రూల్ క్లైమాక్స్ ను హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నారు. అంతేకాదు మేకర్స్ స్పెషల్ సాంగ్ షూట్ చేయడానికి రెడీ అవుతుండగా.. క్లైమాక్స్ షూట్‌తో అగ్రభాగం షూట్ పూర్తి కానుందట. చివరి షెడ్యూల్‌లో స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. a`లక్లైమాక్స్ పూర్తయిన తర్వాత సాంగ్ షూట్‌పై నిర్ణయం తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. మూవీని డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. రిలీజ్ అప్‌డేట్ పోస్టర్‌లో బన్నీ పుష్పరాజ్‌గా కత్తి పట్టుకుని ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తు?ండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు






## మోస్ట్ పాపులర్ నటుడిగా ప్రభాస్

### మీడియా సంస్థ ఆర్మాక్స్ వెల్లడి

ప్రస్తుతం ప్రభాస్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ స్టార్ హీరో మరో ఘనత దక్కించుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో నిలిచారు. తాజాగా ఆర్మాక్స్ జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా మోస్ట్ పాపులర్ స్టార్‌ల జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రభాస్ అగ్రస్థానంలో నిలిచారు. మే, జూన్ నెలల్లో టాప్ వన్‌లో ఉన్న ప్రభాస్.. జులైలోనూ అదే స్థానంలో ఉన్నారు. కల్కి విడుదల నేపథ్యంలో గత రెండు నెలలుగా ప్రభాస్ పేరు ట్రెండిరగ్‌లో ఉంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చిన సందర్భంగా పలు వీడియోలు ఎక్స్‌లో సందడిగా మారాయి. ఈ నేపథ్యంలో మూడోసారి కూడా ప్రభాస్ టాప్ వన్‌లోనే ఉన్నారు. ఆర్మాక్స్ జులై జాబితాలో విజయ్ రెండులో, షారుక్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నారు. ప్రభాస్ `నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారమవుతోంది.

# 'హను`మాన్ హీరో మిరాయ్

'హను`మాన్'తో పాన్ ఇండియా సక్సెస్ అందుకుని, సూపర్ హీరో క్రేజ్‌ని సొంతం చేసుకున్న యంగ్ హీరో తేజ సజ్జా మరో పాన్ ఇండియా మూవీ 'మిరాయ్' తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్`అడ్వెంచర్‌లో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తునారు. శుక్రవారం తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా 'మిరాయ్' మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. పోస్టర్ విషయానికి వస్తే.. సినిమాలో తేజ సజ్జా పాత్రలోని కరేజియస్ స్పిరిట్‌ని హైలైట్ చేస్తూ పోస్టర్ అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పోస్టర్‌లో తేజ సజ్జా మండుతున్న ఐరెన్ రాడ్‌ను పట్టుకుని పైకి చూస్తున్నట్లు టెర్రిఫిక్‌గా కనిపిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితిలో చిక్కుకుపోయినప్పటికీ ఇంటెన్స్‌గా వున్నారు. బ్యాక్ డ్రాప్‌లో వెనుక ఒక పురాతన దేవాలయం ఉంది. ఈ పోస్టర్ ప్రేక్షకులని ఆకర్షించడమే కాకుండా.. సినిమాపై భారీగా అంచనాలను పెంచేస్తోంది. తేజ సజ్జా చాలా హార్డ్ వర్క్ చేసి సినిమా కోసం బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారనేది ఈ బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో స్పష్టంగా తెలుస్తోంది. న్యూ వరల్డ్‌ని క్రియేట్ చేయడంలో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని నైపుణ్యం ఎలాంటిదో ఇప్పటికే ప్రేక్షకులకు తెలుసు. మరో అద్భుతాన్ని ఆయన సినిమాతో ప్రేక్షకులకు చూపించబోతున్నారని, అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా టెక్నికల్‌గా టాప్ క్లాస్‌లో వుండబోతోందని మేకర్స్ చెబుతున్నారు. తేజ సజ్జ, మంచు మనోజ్ పాత్రలను పరిచయం చేసిన ఫస్ట్`లుక్ పోస్టర్లు, గ్లింప్స్‌లకు ట్రెమండస్ రెస్పాన్స్ రావడమే కాకుండా.. సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పాయి. ఈ కొత్త పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీతో పాటు డైలాగ్ రైటర్ మణిబాబు కరణంతో కలిసి స్క్రీన్‌ప్లే కూడా అందిస్తున్నారు. గౌరహరి సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమాను 8 భాషల్లో 18 ఏప్రిల్, 2డి, 3డి వెర్షన్‌లలో విడుదల చేస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.






# నవ్వులు పూయించిన మారుతీనగర్ సుబ్రమణ్యం

రావు రమేష్ కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ భార్య తబిత సమర్పణలో పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. ట్రైలర్, టీజర్‌తో ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో మంచి అంచనాలు తెచ్చుకున్న ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే అనేక ప్రాంతాలలో సినిమా షోలు స్టార్ట్ అవగా చాలామంది ఈ మూవీని చూసి తమ అభిప్రాయాలు తెలుపుతున్నారు. మధ్య తరగతి నిరుద్యోగికి అనుకోకుండా 10 లక్షలు లభిస్తే ఏం చేశాడనే కథతో రూపొందిన ఈ చిత్రం ఆద్యంతం నవ్వులు పూయించిందని, పెట్టిన డబ్బుకు సరిపోను ఎంటర్‌టైన్ మెంట్ ఇచ్చారని చాలామంది నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా అల్లు అర్జున్ రెఫరెన్సులు వాడిన విధానం సినిమాకే హైలెట్‌గా ఉందని, ఒకటి రెండు సందర్భాల్లో చిరంజీవి పాటలకు రావు రమేశ్ తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేశాడని కామొంట్లు సెడుతున్నారు. అదేవిధంగా పాటలు, బావున్నాయని, ఫస్టాఫ్ వరకు ఓ రీతిలో ఉన్న రావు రామేశ్ పాత్ర డబ్బులు వచ్చాక సెకండాఫ్‌లో మారిన విధానం బావుందని అంటున్నారు. సినిమాలో అక్కడక్కడ లాజిక్‌లు మిస్సయిన నవ్వులకు ఎలాంటి ఢోకాలేదని, ఈ ఏడాది బెస్ట్ కామెడీ చిత్రం ఇదేనని, చాలా రోజుల తర్వాత మంచి వినోదం ఇచ్చారని పోస్టులు పెడుతున్నారు.

Owner, Editor, Printed & Published: Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. RNI NO TELTEL/2023/86487, Cell: 8125972476, website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com